## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 138 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజీలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 18 - డిసెంబర్- 2024


## హష్‌మనీ కేసు.. ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

హష్ మనీ కేసును కొట్టేయలేమన్న జడ్జి
ఇప్పటికే దోషిగా తేల్చిన న్యూయార్క్ కోర్టు
శిక్షను నిరవధికంగా వాయిదా వేసిన వైనం



న్యూయార్క్:రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టనున్న ట్రంప్‌నకు హష్ మనీ' కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు అనధికారికంగా సొమ్ములు చెల్లించిన కేసులో తనకు ఉపశమనం కల్పించాలని ట్రంప్ తాజాగా కోర్టును అభ్యర్థించారు.ట్రంప్ చేసిన మిగతా 2లో

## జార్జియాలోని రిసార్టులో 11 మంది భారతీయుల మృతి

పనిచేస్తున్న రిసార్ట్ లోనే దారుణం
విషవాయువులే కారణమని
ప్రాథమికంగా నిర్ధారణ
స్థానికుడితో కలిపి
మొత్తం 12 మంది దుర్మరణం




టిబిలిసి: జార్జియాలో పర్వతశ్రేణుల్లో ఒక రిసార్టులో 11 మంది భారతీయులు మృతి చెందారని అక్కడి మిగతా 2లో

## ఎలాంటి విచారణకైనా కేటీఆర్ సిద్ధం



●బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ ప్రభుత్వం దాడికి దిగుతోందని కత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ఆరోపించారు.

●కుట్ర రాజకీయాలు చేసేందుకు సీమయాన్ని కేటాయిస్తున్నారే తప్పా.. ప్రజా సంక్షేమం ఈ ప్రభుత్వానికి పట్టదని అన్నారు. గడిచిన ఏడాది పాలనలో అన్ని ఘటనల్లోనూ కేటీఆర్ ను ఇరికించే ప్రయత్నం. చేశారని మండిపడ్డారు.

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ ప్రభుత్వం దాడికి దిగుతోందని కత్బుల్లాపూర్ మిగతా 2లో

## హరీశ్ రావుకు నిజం చెప్పే అలవాటు లేదు

### అసెంబ్లీలో డిప్యూటీ సీఎం హాట్ కామెంట్స్

### చేసిన అప్పులను దాచి.. తిరిగి మాపైనే నిందలా?

రాష్ట్ర అప్పుల విషయంలో బీఆర్ఎస్ నేతల మాటలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

నిండు సభలో అప్పుల విషయంలో బీఆర్ఎస్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతోందని అన్నారు.

అధికారం పోయాక బీఆర్ఎస్‌కు మతిపోయింది

మేం బీఆర్ఎస్ వాళ్ల లాగా ఆస్తులు అమ్ముకోం..

మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. కేసీఆర్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చేసింది

కొనసాగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

ఈరోజు రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై మల్లు భట్టి విక్రమార్క ప్రసంగం

ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం ధ్వజం



హైదరాబాద్ :రాష్ట్ర అప్పుల విషయంలో బీఆర్ఎస్ నేతల మాటలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఇవాళ ఆయన రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై సభలో మాట్లాడుతూ.. నిండు సభలో అప్పుల విషయంలో బీఆర్ఎస్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.1.27 వేల కోట్ల అప్పు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. మిగతా 2లో

## బీఆర్ఎస్ నిర్వాకంతో రూ. 5197 కోట్లు ఫీజు బకాయిలు



●ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని దీంతో రూ.5,197కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని మంత్రి సీతక్క మండిపడ్డారు.

●శాసన మండలిలో ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలపై సభ్యులు వాణి, ఏవిఎన్ రెడ్డిలు అడిగిన ప్రశ్నలపై మంత్రి సమాధానమిచ్చారు.

హైదరాబాద్: ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని దీంతో రూ.5,197కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని మంత్రి సీతక్క మండిపడ్డారు.శాసన మండలిలో ఫీజు రీయంబర్స్ మెంట్ మిగతా 2లో

## కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు.కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్లటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు.



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని,

## నిన్న పాలస్తీనా.. నేడు బంగ్లాదేశ్ బ్యాగ్




వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన

పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు.

పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా

## తెలంగాణలో అప్రజాస్వామిక పాలన

### ఆ ఇళ్లకు ఈఎంఐలు మీరు చెల్లిస్తారా

శాసనమండలి సమావేశాల్లో భాగంగా లగచర్ల రైతులకు సంఘీభావంగా మండలికి నల్ల రంగు దుస్తులు తో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

ఆవరణలో జై తెలంగాణ నినాదాలు చేస్తూ నల్ల రంగు దుస్తులు ధరించి వారు మండలిలోకి వెళ్లారు.



హైదరాబాద్ : శాసనమండలి సమావేశాల్లో భాగంగా లగచర్ల రైతులకు సంఘీభావంగా మండలికి

## ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 1,27,208 కోట్లు



●ఉచిత విద్యుత్‌పై భట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

●ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై శాసనసభలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.

●ఏడాది కాలంలో రూ. 52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

హైదరాబాద్ : ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై శాసనసభలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఏడాది కాలంలో మిగతా 2లో

## ప్రజా ప్రభుత్వమా.. నియంత సర్కారా?

### అధికారులకు సంబంధం లేదు.. పూర్తి బాధ్యత నాదే: కేటీఆర్

ఏ తప్పూ చేయని లగచర్ల రైతులను 40 రోజులుగా జైల్లో పెట్టింది ప్రజా ప్రభుత్వమా లేదా నియంత ప్రభుత్వమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు.

రైతన్నకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని, శాసనసభ కొనసాగినన్ని రోజులు ప్రభుత్వాన్ని వెంటాడతామని చెప్పారు.

తమ భూములు ఇవ్వబోమన్న రైతులను జైల్లో పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీతో వేధిస్తున్నారని, ఆ థర్డ్ డిగ్రీ వీడియో కాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు చూసి ఆనందిస్తున్నారని విమర్శించారు

ఫార్మా విలేజ్‌ను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం...పారిశ్రామిక కారిడార్ పేరిట భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తోందని నిప్పులు చెరిగారు.



హైదరాబాద్: ఏ తప్పూ చేయని లగచర్ల రైతులను 40 రోజులుగా జైల్లో పెట్టింది ప్రజా ప్రభుత్వమా లేదా నియంత ప్రభుత్వమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. రైతన్నకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని, శాసనసభ కొనసాగినన్ని రోజులు ప్రభుత్వాన్ని వెంటాడతామని చెప్పారు. రైతులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దే దాకా, వారిపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకునే వరకు, సీఎం రైతన్నలకు క్షమాపణ చెప్పేదాకా పోరాటం కొనసాగుతుందన్నారు. అసెంబ్లీ మిగతా 2లో

## కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన



●కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.

●అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతాయన్న ఆయన.. అయితే హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని స్పష్టత ఇచ్చారు.

హైదరాబాద్ : కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతాయన్న ఆయన.. అయితే హైడ్రా ఏర్పడక ముందు మిగతా 2లో

# హరీశ్ రావుకు నిజం చెప్పే అలవాటు లేదు

ఇప్పటి వరకు చేసింది రూ.52 వేల కోట్ల అప్పేనని తెలిపారు.బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పుల్లో గడిచిన ఏడాది కాలంలో రూ.66 వేల కోట్ల అప్పులను తీర్చేశామని అన్నారు. రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లు లు ఉండగా.. అందులో నేటికి రూ.20 వేల కోట్లు క్లియర్ చేశామని తెలిపారు. హరీరావు కు ఏనాడు నిజం చెప్పే అలవాటు లేదని డిప్యూం సీఎం మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పులను దాచి.. తిరిగి తమపైనే నిందలేస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు.ఇవాళ ఆయన రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కేసీఆర్ ప్రభుత్వం మార్చేసిందని అన్నారు. చేసిన అప్పులు దాచడమే కాకుండా.. తిరిగి తమపైకి మాటల దాడికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. ఇచ్చారని ధ్వజమెత్తారు. విపక్ష సభ్యులు సభకు, సభాపతికి కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆరోపించారు. బీఏసీ సమావేశం లో కూడా బీఆర్ఎస్ పార్టీ వాకౌట్ చేసిందని అన్నారు. గడిచిన పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా అంటూ చురకలంటించారు. గతంతో పాటించిన నిబంధనలే తాము ఇప్పుడు పాటించాలి కదా అని సెటైర్లు వేశారు. సభలో కూడా ఎవరైనా రూల్ బుక్ ప్రకారమే నడుచుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.తెలంగాణ శాసనసభలో రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై వాడీ వేడి చర్చ జరుగుతోంది. విపక్ష సభ్యుడు హరీశ్ రావు రాష్ట్ర అప్పులపై ప్రభుత్వ పెద్దలవి అబద్దాలు అంటూ కామెంట్ చేశారు.అయితే, ఆ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఏ మాత్రం మార్పు రాలేదని.. సభలు వాస్తవాలు మాట్లాడాలని కౌంటర్ ఇచ్చారు. అప్పుల పూర్తి లెక్కలను తము స్పష్టంగా వివరించి చెప్పామని అన్నారుసభను బీఆర్ఎస్ పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇంకెన్నాళ్లు ప్రజలను ఏమార్చుతారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీ లో చర్చ జరగాలనే తాము శ్వేతపత్రం విడుదల చేశామని అన్నారు. రాష్ట్ర అప్పులపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలోనే భట్టి సవాలును తాము స్వీకరిస్తున్నామని.. చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ తెలిపింది. తనకు హరీశ్ రావు మీదర చాలా గౌరవం ఉందని.. కానీ, అలాంటి వ్యక్తి సభ అన్న.. సభాపతి అన్న గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీఏసీలో సమావేశం నుంచి వాకౌట్ చేయాల్సిన అవసరం ఏముందని హరీశ్ రావును ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం పోయాక బీఆర్ఎస్ పార్టీకి మతిపోయిందిన భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.తాము బీఆర్ఎస్ వాళ్ల లాగా ఆస్తులు అమ్ముకోలేదని డిప్యూటీ సీం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు.రసభాసగా మారాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. సభలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు అప్పులపై అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సమాధానం ఇస్తూ.. హాట్ కామెంట్స్ చేశారు. అలాగే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎస్ఆర్బీఎం లిమిట్స్ దాటి అప్పులు చేస్తున్నారని అడిగిన దానికి భట్టి విక్రమార్క సమాధానం ఇస్తూ.. అప్పులలో ఇంత వరకు ఎక్కడ కూడా ఎస్ఆర్బీఎం లిమిట్స్ క్రాస్ చేయలేదని, భవిష్యత్ లో చెయ్యమని కూడా చెప్పారుగత ప్రభుత్వ అప్పుకు వడ్డీ చెల్లించాలని కొంత అప్పు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ భూముల్ని తనఖా పెట్టడం కానీ, అమ్ముకోవడం కానీ చేయకుడదని, ప్రభుత్వ భూముల్ని ప్రజా శ్రేయస్సు కొరకే వాడుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ల లాగా ఆస్తులు అమ్ముకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంపాదించిన ఔటర్ రింగ్ రోడ్డును 30 ఏళ్లకు అమ్ముకున్నారని, 30 సంవత్సరాలు మీరు పన్నూలు వసూలు చేసుకోండి.. ఆ డబ్బు మాకు ముందే కట్టేసి వెళ్లిపోండి అని ఓఆర్ఆర్ ను ఎవరికో లీజుకు ఇచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తుల్ని ముందే లీజుకు ఇచ్చి ముందే డబ్బు తీసుకుంటే రాబోయే ప్రభుత్వాలు పాలన చేస్తాయని, అది అర్థవంతమైన ఆలోచనేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ విధంగా మా ప్రభుత్వం చేయాలనుకోవడం లేదని, చేయదు కూడా అని భట్టి స్పష్టం చేశారుతెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర అప్పులు, రుణ పరిమితిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. పైగా చేసిన అప్పులను దాచేసి.. తిరిగి తమపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చేసిందంతా చేసి తమపైనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. విపక్ష సభ్యులు సభకు, సభాపతికి కనీస గౌరవం ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. సభలో ఎవరైనా సరే.. రూల్ బుక్ ప్రకారమే నడుచుకోవాలని తెలిపారు. గత పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా? అంటూ ఆయన చురకలంటించారు. గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడు తాము పాటించాలి కదా అని డిప్యూటీ సీఎం సెటైర్లు వేశారు.

# ప్రజా ప్రభుత్వమా.. నియంత సర్కారా?

వాయిదా పడిన అనంతరం కేటీఆర్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

### థర్డ్ డిగ్రీతో వేధిస్తున్నారు

తమ భూములు ఇవ్వబోమన్న రైతులను జైల్లో పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీతో వేధిస్తున్నారని, ఆ థర్డ్ డిగ్రీ వీడియో కాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు చూసి ఆనందిస్తున్నారని విమర్శించారు. ఫార్మా విలేజ్‌ను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం...పారిశ్రామిక కారిడార్ పేరిట భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తోందని నిప్పులు చెరిగారు. బయట ఉన్న గిరిజనులను, వారి కుటుంబాలను పోలీసులు ఇంకా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నియోజకవర్గ ప్రజలను జైల్లో పెట్టిన రేవంత్‌రెడ్డి.. దీనిపై మాట్లాడకుండా పర్యాటక శాఖపై చర్చ పెట్టడమేంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని జైల్లో వేస్తున్నారని, తెలంగాణ, కొడంగల్ రేవంత్ రెడ్డి అయ్య జాగీరా అని నిలదీశారు. ఇప్పటివరకు రేవంత్‌రెడ్డి 30 సార్లు, మంత్రులు 70 సార్లు ఢిల్లీకి వెళ్లినా రూ.100 కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. లగచర్ల ఘటనపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సభ నుంచి పారిపోయినా.. రేపు మరొక రూపంలో వస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఈ అంశంపై శాసనసభలో చర్చ పెట్టడానికి దమ్ములేక పారిపోయిన దద్దమ్మ రేవంత్ అని దుయ్యబట్టారు. అదానీతో జరుగుతున్న అవినీతిపై సభలోకి వచ్చి చర్చిద్దామంటే అడ్డుకున్నారని, లగచర్ల అంశంపై చర్చ పెడదామంటే సమాధానం చెప్పడం చేతగాక అసెంబ్లీని వాయిదా వేసుకొని పారిపోయారని విమర్శించారు.ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు.అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు.కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు.. నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది.. ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.చట్ట ప్రకారమే ముందుకు వెళ్లాలని మంత్రులంతా తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై విచారణకు సంబంధించి ఇప్పుడే నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని, ఈ విషయంలో జాప్యం జరిగితే ఉపయోగం ఉండదని మెజార్టీ మంత్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. దాంతో, ఫార్ములా వన్ ఈ-కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌పై కేసు నమోదుకు అనుమతిస్తూ గవర్నర్ పంపిన పత్రాలను సోమవారం రాత్రే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలని నిర్ణయించారు. అనంతరం అక్కడి నుంచి ఏసీబీకి పంపనున్నారు. ఆ తర్వాత చట్ట ప్రకారం ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుందని మంత్రులకు సీఎం వివరించినట్లు సమాచారం. కాగా, ఏసీబీ దర్యాప్తులో భాగంగా తొలుత ఒకటి రెండు రోజుల్లో కేటీఆర్‌కు నోటీసులివ్వనున్నారు. ఆ తర్వాత ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ-కారు రేసు పేరిట రెండు మూడు విడతలుగా దేశం నుంచి విదేశాలకు పెద్ద మొత్తంలో డబ్బులు వెళ్లాయని, అక్కడి నుంచి తిరిగి ఎక్కడికి వెళ్లాయో ఏసీబీ విచారణలో తేలుతుందని మంత్రిమండలి అభిప్రాయపడింది. అలా విదేశాలకు వెళ్లిన డబ్బులకు సంబంధించి ఆర్బీఐ అనుమతి ఉందా లేదా అనే అంశం

# తెలంగాణలో అప్రజాస్వామిక పాలన

నల్ల రంగు దుస్తులు తో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు హాజరయ్యారు.ఆవరణలో జై తెలంగాణ నినాదాలు చేస్తూ నల్ల రంగు దుస్తులు ధరించి వారు మండలిలోకి వెళ్లారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఎక్స్ వేదికగా ఈ వీడియోలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పోస్ట్ చేస్తూ పలు విషయాలను పంచుకున్నారు. తెలంగాణపై అప్రజాస్వామిక పాలన చీకటి యుగం నడుస్తోందని తెలిపారు. భూములు కాపాడుతామంటూ లగ్గచెర్ల రైతులను అరెస్ట్ చేస్తుంటే సీఎం మాత్రం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కఠోర అన్యాయం నిలబడదని, న్యాయం జరిగే వరకు రైతుల గొంతుకను శాసనమండలిలో ప్రతిధ్వనిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. మూసీ నది అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించడం వాస్తవం కాదా అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. దీనిపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు.మూసి నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోందని.. కానీ 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు నిర్దిష్టమైన సమాచారం తమ వద్ద ఉందన్నారు. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈరోజు సభకు చెప్పిందన్నారు. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించిందని సూటిగా ప్రశ్నించారు.మూసి కోసం రూ 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన అడిగారని అన్నారు. ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే... ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతామని స్పష్టం చేశారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని.. కానీ హృదయవిదారకమైన వీడియోలను చూస్తే ప్రభుత్వం చెబుతున్నది అవాస్తవమని స్పష్టమవుతోందన్నారు.ఆ 309 కుటుంబాలు సమ్మతిస్తూ ఏవైనా పత్రాలపై సంతకాలు చేసి ఉంటే అవి సభకు అందించాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. 181 కుటుంబాలు తామంతట తామే కూల్చేసుకొని వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతోందని.. ఇది వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసీ నిర్వాసితుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలన్నారు. కూలగొట్టిన ఇళ్లకు ఈఎంఐలు ఉంటే ప్రభుత్వం చెల్లిస్తుందా అంటూ ఎమ్మెల్సీ కవిత మండలిలో ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు.

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు

ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు.కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు.అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు.కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు.. నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది.. ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.

# హష్‌మనీ కేసు.. ట్రంప్‌నకు ఎదురుదెబ్బ

ఈ విజ్ఞప్తిని న్యూయార్క్ కోర్టు జడ్జి తిరస్కరించారు. అధ్యక్షులకు రక్షణ అధికారిక చర్యలకు మాత్రమే ఉంటుందని న్యాయమూర్తి జువాన్ మర్చన్ స్పష్టం చేశారు. అనధికార ప్రవర్తనకు రక్షణ వర్తించదని వ్యాఖ్యానించారు.పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌తో ఏకాంతంగ గడిపి ఈ విషయం బయటికి చెప్పకుండా ఉండేందుకు ఆమెకు అనధికారికంగా చెల్లింపులు చేశారని ట్రంప్‌పై కేసు రుజువైంది. ఈ కేసులో ట్రంప్ దోషిత్వం రుజువైనప్పటికీ శిక్ష ఇంకా ఖరారు కాలేదు. ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ జనవరి 20న రెండోసారి అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు న్యూయార్క్ కోర్టు భారీ షాకిచ్చింది. హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ ను దోషిగా తేల్చగా.. ఈ కేసు నుంచి రక్షణ కోరుతూ ట్రంప్ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టేసింది. అధ్యక్షులకు కేవలం అధికారిక చర్యలకు సంబంధించిన కేసుల్లోనే రక్షణ ఉంటుంది తప్ప ఇలాంటి కేసుల్లో కాదని స్పష్టం చేసింది. హష్ మనీ కేసును కొట్టేయలేమని జడ్జి జువాన్ మర్చన్ తేల్చిచెప్పారు.హష్ మనీ కేసులో ట్రంప్ పై విచారణ జరిపిన మన్ హట్టన్ కోర్టు నవంబర్ లో ఆయనను దోషిగా తేల్చింది. పోర్న్ స్టార్ కు డబ్బులు ఇచ్చిన విషయం నిజమేనని నిర్ధారించింది. అయితే, ఈ లోగా ఎన్నికలు జరగడం, ట్రంప్ గెలవడంతో కేసు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్ కు శిక్షను నిరవధికంగా వాయిదా వేసింది. ఈ క్రమంలోనే క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా అధ్యక్షుడికి రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారించిన కోర్టు తాజాగా ఆయనకు రక్షణ కల్పించే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఒకవేళ కోర్టు ఈ కేసును కొట్టివేయకుంటే శిక్ష అభియోగాలు ఎదుర్కొంటూ వైట్ హౌస్ లోకి అడుగుపెట్టే తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు.

డొనాల్డ్ ట్రంప్ గతంలో స్టార్మీ డానియల్స్ అనే పోర్న్ స్టార్ తో సన్నిహితంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల సమయంలో స్టార్మీ డానియల్స్ నోరు విప్పకుండా ఉండేందుకు 1.30 లక్షల డాలర్లను ట్రంప్ ముట్టజెప్పారని ఆయన ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం సేకరించిన విరాళాల సొమ్మును ఇలా దుర్వినియోగం చేశారని, దీనికోసం తప్పుడు రికార్డులు సృష్టించారని ట్రంప్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## జార్జియాలోని రిసార్టులో
# 11 మంది భారతీయుల మృతి




భారతీయ రాయబార కార్యాలయం వెల్లడించింది. మృతుల శరీరాలపై గాయాలేమీ లేవని, హింస జరిగిన అనవాళ్లు కూడా కన్పించలేదని జార్జియా విదేశాంగ శాఖ తెలిపింది. విషవాయువు కార్బన్ మోనాక్సైడ్ కారణంగా 12 మంది మరణించగా.. ఇందులో 11 మంది భారతీయులని తెలిపింది.పర్వత ప్రాంతమైన గదౌరీలో ఈ 11 మంది హవేలీ అనే భారతీయ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నారని వివరించింది. మృతుల కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్నామని, మృతదేహాలను భారత్‌కు పంపేందుకు ప్రయత్నిస్తున్నామని భారత రాయబార కార్యాలయం తెలిపింది. అవసరమైన సహాయసహకారాలను అందిస్తున్నామని పేర్కొంది. మృతికి కారణాలను తెలుసుకునేందుకు జార్జియా ప్రభుత్వం ఒక ఫోరెన్సిక్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. జార్జియాలోని స్కై రిసార్ట్ లో 12 మంది సిబ్బంది చనిపోయారు. వీరిలో 11 మంది భారతీయులేనని, మరొకరు స్థానికుడని అధికారులు తెలిపారు. రాత్రిపూట రిసార్ట్ మూసివేశాక తమ గదిలో పడుకున్న వారంతా పడుకున్నట్లే మృతి చెందారు. ప్రాథమిక విచారణ తర్వాత రిసార్ట్ సిబ్బంది మరణానికి కార్బన్ మోనాక్సైడ్ వాయువే కారణమని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గుడౌరిలోని రిసార్ట్ లో చోటుచేసుకున్న విషాదంపై భారత రాయబార కార్యాలయం స్పందించింది. 11 మంది భారతీయులు చనిపోయారని నిర్ధారించింది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేసింది.గుడౌరీలోని రిసార్ట్ లో ఈ నెల 14న మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలపై ఎలాంటి గాయాలు కానీ, గాయాల ఆనవాళ్లు కానీ లేవని చెప్పారు. సిబ్బంది కోసం కేటాయించిన గది రిసార్ట్ రెండో అంతస్తులో ఉందని, దాని పక్కనే జనరేటర్ ఉందని వివరించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో జనరేటర్ ను ఆన్ చేసి ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, కార్బన్ మోనాక్సైడ్ వాయువు ఎలా విడుదలైందనే వివరాలు కానీ, సిబ్బంది మరణాలకు కచ్చితమైన కారణం కానీ తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. సిబ్బంది మరణానికి కారణం గుర్తించేందుకు దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

# నిన్న పాలస్తీనా.. నేడు బంగ్లాదేశ్ బ్యాగ్

పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. నిన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక. .'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమి చ్చారు .బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు.

### పాలస్తీనా బ్యాగ్‌తో ప్రియాంక గాంధీ..

ప్రియాంక గాంధీ నిన్న పాలస్తీనా అని రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరయ్యారు. పాలస్తీనా సంఘీభావానికి చిహ్నంగా భావించే పుచ్చకాయ, శాంతి చిహ్నాలు వంటివి ఆ బ్యాగ్‌పై ఉన్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలకు వ్యతిరేకంగా ప్రియాంక గాంధీ గళమెత్తారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాలో 'జాతి హత్య'లకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీరును కూడా ఆమె నిందించారు. గత వారం ఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం ఛార్జ్ డి అఫైర్స్ అబేద్ ఎల్రాజెగ్ అబు జాజర్‌ను కూడా ఆమె కలిశారు

# ఎలాంటి విచారణకైనా కేటీఆర్ సిద్ధం

ఎమ్మెల్యే వివేకానంద ఆరోపించారు.ఇవాళ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కుట్ర రాజకీయాలు చేసేందుకు సీమయాన్ని కేటాయిస్తున్నారే తప్పా.. ప్రజా సంక్షేమం ఈ ప్రభుత్వానికి పట్టదని అన్నారు. గడిచిన ఏడాది పాలనలో అన్ని ఘటనల్లోనూ కేటీఆర్ ను ఇరికించే ప్రయత్నం. చేశారని మండిపడ్డారు.లగచర్ల రైతులపై అన్యాయంగా కేసులు పెట్టి వారిని జైలుకు పంపారని ఆరోపించారు. అందులో ఓ రైతుకు బేడీలు వేసి ఆసుపత్రి తీసుకెళ్లిన ఘటన రాష్ట్ర ప్రజలంతా చూశారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాని కి ప్రజలు బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని అన్నారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. సీఎం, మంత్రులు కూడి ఎన్ని అక్రమ కేసులు బనాయించినా.. ఎలాంటి విచారణకైనా కేటీఆర్ సిద్ధమని ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు.

## బీఆర్ఎస్ నిర్వాకంతో రూ. 5197 కోట్లు ఫీజు బకాయిలు

బకాయిలపై సభ్యులు వాణి, ఏవీఎన్ రెడ్డిలు అడిగిన ప్రశ్నలపై మంత్రి సమాధానమిచ్చారు. 2019 నుంచి కాలేజీ యాజమాన్యాలకు ఫీజు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 2019-20లో 40 కోట్లు, 2020-21 లో 209 కోట్లు, 2021- 22 5 981 5, 2022-23 0 2120 5?, 2023-24 5 1845 5, మొత్తంగా బీఆర్ఎస్ గత ఐదేళ్ల పాలనలో రూ. 5197 కోట్లు ఫీ బకాయిలు గుట్టలుగా పేరుకపోయాయని మంత్రి సీతక్క వెల్లడించారుఫీజు రీయంబర్స్ మెంట్ కాకపోవడంతో వనపర్తి జిల్లాలో లావణ్య అనే దళిత ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని, బకాయిలతో విద్యార్థులు ఇబ్బందుల్లో పడ్డారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని, ఫీజు రీయంబర్స్ మెంట్, బీఆర్ఎస్ పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లిస్తామని తెలిపారు.

## ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం
# చేసిన అప్పు రూ. 1,27,208 కోట్లు

రూ. 52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తీసుకున్న అప్పులు రూ. 51 వేల 277 కోట్లు. ఈ రోజు ఉదయం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు కూడా తీసుకున్నాను. ఈ రోజుకు కలిపితే ఇంకో రూ. 3 వేల కోట్లు పెరిగింది. అంటే ఎఫ్ఆర్బీఎం కింద రూ. 55, 277 కోట్లు తీసుకున్నట్లు రిపోర్టు ఉంది. కార్పొరేషన్ గ్యారెంటీల కింద రూ. 61,991 కోట్లు, మరో రూ. 10,099 కోట్లు గ్యారెంటీలు లేకుండా తీసుకున్నారు. మొత్తంగా ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు ఎంతంటే రూ. 1,27,208 కోట్లు.. ఇలానే కొనసాగితే 5 ఏళ్లలో అయ్యే అప్పు రూ. 6,36,040 కోట్లు అని హరీశ్‌రావు తెలిపారు.ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్‌కు రూ. 65 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించామని స్పష్టం చేశారు. కానీ భట్టి విక్రమార్క తప్పుడు లెక్కలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1,27,208 కోట్లు అప్పు చేసి కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మా హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్తుల కల్పన చేసింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పులు చేసి కమీషన్ల కోసం పంచుకుతిన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అసలు తాము అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా భట్టి ఏదేదో మాట్లాడుతున్నారు. తమ హయాంలో వడ్లు కొన్నాం.. ఠంచన్‌గా పైసలు ఇచ్చాం. భట్టి విక్రమార్క వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన

ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని స్పష్టత ఇచ్చారు. మంగళవారం కాముని చెరువు, మైసమ్మ చెరువులను ఆయన పరిశీలించి.. మీడియాతో మాట్లాడారు.హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం. జులై తర్వాత.. అంటే హైడ్రా ఏర్పాటు తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం. గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్నవాటి వైపు కూడా వెళ్లం. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదు అని ప్రకటించారాయన. అలాగే..కొత్తగా తీసుకున్న అనుమతులను హైడ్రా తనిఖీలు చేస్తుందని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పనిచేస్తుందని స్పష్టత ఇచ్చారు. హైడ్రా ఎప్పుడూ పేదవాళ్లు, చిన్నవాళ్ల జోలికి పోదు. ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేసిన నమ్మొద్దు అని ప్రజలకు రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు.'గతంలో పర్మిషన్ తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు వెళ్లం. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు తప్పదు. కొత్తగా తీసుకున్న అనుమతులను హైడ్రా పరిశీలిస్తుంది. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా రాదు. వారి ఇళ్లను కూల్చివేస్తున్నామనే తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు" అని రంగనాథ్ కోరారు.




## పెన్షనర్స్ అందరికీ న్యాయం చేస్తామన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 17.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం పెన్షనర్స్ కి అన్యాయం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పెన్షనర్స్ కి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పలువురు పెన్షనర్స్ పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన అధ్యాపకుని ఘనంగా సన్మానించిన మదర్ తెరిసా సేవా సమితి.

మాచర్ల జన సముద్రంన్యూస్, నవంబర్ 17.

విజయపురిసౌత్ ఏపీఆర్డీసీ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న గుత్తికొండ వెంకటరామిరెడ్డి అల్వార్ ఎస్సార్ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ పొందిన వెంకటరామిరెడ్డికి మదర్ తెరిసా సేవా సమితి సభ్యులు మాచర్ల పట్టణంలోని మదర్ తెరిసా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జక్కిరెడ్డి మర్రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిరంతరం విద్యార్థి లాగా అభ్యసించే నూతన విషయాలను గ్రహించి విద్యార్థులకు బోధించాలని ఆసక్తిని చూపేవాడే నిజమైన అధ్యాపకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ లాయర్ చిలమకూరి నాగిరెడ్డి మదర్ తెరేసా సేవాసమితి ప్రెసిడెంట్ గాదె కిరీటి రెడ్డి ప్రధాన కార్యదర్శి మోర భాస్కర్ రెడ్డి జె శ్రీనివాస రావు లాయర్ అందుగుల బాల జోజి తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులు

రాజుపాలెం,డిసెంబర్ 17 ( జన సముద్రం న్యూస్ ):పల్నాడు, మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఈరోజు రెవెన్యూ సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథులుగా రెవెన్యూ తాసిల్దార్ అధికారి ఎన్ దుర్గేశ్వరరావు హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము భూమి రిజిస్ట్రేషన్ ఆన్లైన్లో లో ఏమైనా సమస్యలు ఉంటే అడంగల్ గాని, సర్వే నెంబర్లు, మారటం గానీ భూమి యొక్క రైతు పేరు ఏదైనా తేడా ఉంటే మార్పులు చేర్పులు చేసుకోవాలని ఈ సమయం మూడు రోజులు ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోపరిశీలన చేసి ఉన్నత అధికారులు వీఆర్వో,వీఆర్ఏ, మరియు గ్రామ ప్రెసిడెంట్ పులిబండ్ల అశోక్, నాయకులు: లంక వీరయ్య, టిడిపి మండల సీనియర్ నాయకులు, చొక్కా గాలయ, మాజీ ప్రెసిడెంట్ వాస పెద్ద వెంకటేశ్వర్లు,రైతులు పాల్గొన్నారు



## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17:-

సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని కాటిమాయకుంట గ్రామ సచివాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు.సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు సచివాలయాలకు వచ్చే అర్జీల గురించి అడిగి తెలుసుకున్నారు.

# నూతన పర్యాటక పాలసీను ఆవిష్కరించిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

17-12-2024: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడజి ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ద్వారా ఈరోజు విజయవాడలో స్టేట్ హోల్డర్స్ ఎంగేజ్మెంట్ సమావేశం జరిగింది. సి.ఐ.ఐ మరియు ఏ.పీ ఛాంబర్స్ ఈ ఈవెంట్‌కు మద్దతు ఇచ్చాయి. హోటల్స్ , అడ్వెంచర్ టూర్ ఆపరేటర్లు , టూర్స్ అండ్ ట్రావెల్స్ , ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీల్లో ఇన్వెస్టర్లు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షత వహించారు. ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ ఐఏఎస్, ఎండీ ఏపీటీడీసీ ఆమ్రపాలి కాటా ఐఏఎస్, డీసీఈవో ఏపీటీఏ శ్రీనివాస్, ఏపీటీడీసీ ఈడీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమ ప్రతినిధులుగా సీఐఐ ఏపీ గత చైర్మన్ రామకృష్ణ దాసరి, ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్ రావు, ఏపీ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి నాయుడు, ఏపీ టూరిజం ఫోరం అధ్యక్షుడు కే విజయ్ మోహన్, ఆంధ్రప్రదేశ్ అడ్వెంచర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ తరుణ్ కాకాని వంటి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో మొత్తం 120 మంది నమోదిత పెట్టుబడిదారులు మరియు 80-100 మంది నమోదుకాని సంభావ్య పెట్టుబడిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రతినిధులు మరియు ఇన్వెస్టర్ల మధ్య వ్యక్తిగత సమావేశాలు ఏర్పాటు చేయబడ్డాయి. టూరిజంకు పరిశ్రమ హోదా కల్పించడం పట్ల అందరూ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌కు పర్యాటక రంగంలో మరిన్ని పెట్టుబడులు తీసుకురావడంతోపాటు యువతకు ఉపాధి కల్పిస్తున్నందున ప్రభుత్వానికి, అధికారులకు పర్యాటక పరిశ్రమ తరపున డాక్టర్ తరుణ్ కాకాని కృతజ్ఞతలు తెలిపారు.







## గుండ్లపాడు లో 4700 మీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసిన ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్

జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 17.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైంజ్ అధికారులు కలిసి ఇచ్చిన సమాచారం మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైంజ్ దాడులలో భాగంగా 4700 మీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు సమాచారం అందించారు. అలాగే నియోజకవర్గంలో ప్రొఫెషన్ మరియు ఎక్సైంజ్ పరిధిలో నాటు సారా ఇతర రాష్ట్రాలకు సంబంధించిన నాన్ డ్యూటీ లిక్కర్ అమ్ముతున్న వారిపై దాడులు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఏమైనా నాటు సారా మరియు నాన్ డ్యూటీకి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే తమకు తెలియజేయవలసిందిగా కోరారు. సమాచారం తెలియజేసిన వారి పేర్లను గోపిక ఉంచుతామని తెలిపారు. ఈ దాడిలో ఎక్సైంజ్ శాఖ అధికారులు, మాచర్ల టీం, ఎస్ టి ఎఫ్ విజయవాడ టీం, ఇన్ ఫోర్స్మెంట్ గుంటూరు టీం, జిఎస్టిఎఫ్ నరసరావుపేట టీం, పిడుగురాళ్ల టీం, గురజాల టీం చురుకుగా మరియు చాకచక్యంగా పనిచేశారు.



## హెచ్.ఎల్.సి. నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నిక

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 ( పామిడి )

అనంతపురం పట్టణం నందు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దవడుగూరు మండలానికి చెందిన రాజా రెడ్డి ని చైర్మన్గా మరియు గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన మీనుగ వెంకటేష్ ని వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాస రెడ్డి, జింకల సంజీవ, రాజేష్ నాయక్, రామాంజనేయులు నాయక్, ప్రతాప్ రెడ్డి,వడ్డే ఆనంద్ బాబు, రామాంజినేయులు యాదవ్, వడ్డే సుదర్శన్ బాబు, జయ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన సాగునీటి డిస్ట్రిబ్యూటరీల, డైరక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షుడు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17 ( గుత్తి )ఎన్నికైన డిస్ట్రిబ్యూటరీల డైరక్టర్లు జిల్లా పార్టీ కార్యాలయంలో అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ ని కలిశారు. మమ్మల్ని ఎన్నుకునేందుకు సహకరించినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ కి నూతనంగా ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలిపారు.బాధ్యతతో పనిచేయాలని నూతనంగా ఎన్నికైన వారికి తెలిపారు.రాబోయే రోజుల్లో రైతులకు మేలుచేసేలా బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సౌత్ కెనాల్ వైస్ ఛైర్మన్ చంద్రాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, మాజీ ఎంపిపి కదిరప్ప, ఏపి నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ మంగలి ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, సురేష్, పరుశురామ్, ప్రకాష్, రామకృష్ణ, చిన్న అంజినేయులు, మునీ, చిన్నా ఎద్దన్న, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామకృష్ణా సేవాసమితి వారి చే విద్యార్థులు కు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,డిసెంబర్:17 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలో స్థానికజిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల నందుపదవతరగతి చదువుచున్న90మంది విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్స్ తో కలిగిన స్టడీ మెటీరియల్స్, మరియు బుక్స్ ను వేట్లపాలెం నకు చెందిన శ్రీ రామకృష్ణ సేవ సమితి వారు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యా యుడు పప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ సేవ సమితి వేట్ల పాలెం వారు విద్యార్థులు కు, సమాజంలోని పేద ప్రజలకు చేస్తున్న సేవ కార్యక్రమాలు ను గుర్తు చేస్తూ సంస్థ సభ్యులు ను అభినందించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవ సమితి సభ్యులు మాసిన కామరాజు, మోరంపూడి సత్యనారాయణ, దేసిన సత్తి బాబు,మాసిన రామసాయి,పుట్టా సుబ్బారావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వరరెడ్డి,పీఎంసి చైర్మన్ తణుకు వీరవెంకట రమణ.వైస్ చైర్మన్ శ్రీమతి గుర్రాల సత్యవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## పామిడి ప్రభుత్వ ఆసుపత్రి కి రెండు పోర్టబుల్ కుర్చీలు వితరణ

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 ( పామిడి )

పామిడి పట్టణం నందు ఉన్న టిసి ప్రభుత్వ హైస్కూల్, నందు సామాన్య శాస్త్రము మరియు ఎన్ సీసీ మాస్టర్ గా పనిచేయుచున్న రామాంజనేయులు మాస్టర్, పామిడి ప్రభుత్వాసుపత్రిలో గల ప్రయోగశాలకు రెండు పోర్టబుల్ కుర్చీలు వితరణ చేయడం జరిగింది.ఇందుకు సీనియర్ వైద్యులు డా. శివ కార్తీక్ రెడ్డి, పామిడి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రయోగశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.





## ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు ప్రముఖులు కలిసిన అనపర్తి శాసనసభ్యులు

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,డిసెంబర్:17తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామాకృష్ణారెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా బెల్గామ్ ఎంపీ,కర్ణాటక మాజీ సీఎం శ్రీ జగదీష్ శత్తార్ ని మర్యాదపూర్వకగా కలిసారు.ఢిల్లీలో రాజమహేంద్రవరం ఎంపీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి నివాసం వద్ద ఆమెను కలిసి అనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏఏ శాఖల మంత్రులను కలసి చర్చించాలి అనే దానిపై శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి తో చర్చించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఆయనతో పాటు బిజెపి నాయకులు బిక్కిన విశ్వేశ్వరావు కూడా ఉన్నారు



## రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకొని మన భూములు మనం అనుభవిద్దాం

**-వై.నాగేశ్వరరావు యాదవ్ టీడీపీ పార్టీ బీసీ యాదవ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్**

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 ( ప్యాపిలి రూరల్ ) డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం చంద్ర పల్లి గ్రామం లో మంగళవారం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో,ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆశీస్సులతో చంద్ర పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. జగన్ రాక్షస పాలనలో పేదల భూమిని లాక్కోవాలని చూశాడు. కానీ చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు తమ భూమిని అంకితం చేయుట కొరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. రెవెన్యూ సదస్సులు పేద ప్రజలు అందరూ ఉపయోగించుకొని మన భూములను మనం అనుభవించే లాగా అధికారులు మన గ్రామాలకే వస్తున్నారు. కావున ఈ రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకొని మన భూములను మనం సొంతం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజమ్మ,ఎంపీటీసీ మాజీ ఎంపీటీసీ రామయ్య, మంగళ వెంకటరమణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గ్లోరీ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్ గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

జనసముద్రం న్యూస్ దుర్గి మండలం డిసెంబర్ 17.మండలంలోని ముటుకూరు గ్రామంలో యేసుక్రీస్తు ప్రార్థన మందిర ప్రాంగణంలో గ్లోరీ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్ దుర్గి మండలం కమిటీ నిర్ణయం ప్రకారం ప్రెసిడెంట్ పులిమెల బాబురావు వద్దగ్లోరీ జీసస్ పాస్టర్ ఫెలోషిప్ దుర్గి మండలం వారి గ్రాండ్ సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా ఫెలోషిప్ పెద్దలైన రెవరెండ్ కొమ్ము లాజరు, రెవరెండ్ ఆరుముల్ల జాన్ విచ్చేసి క్రిస్మస్ కు సంబంధించి అద్భుత సందేశాలు అందించారు.తదుపరి మాచర్ల పట్టణం నుండి విచ్చేసిన దైవజనులకు గ్లోరీ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ మరియు సభ్యులు దుశాలువాళ్లతో ఘనంగా సత్కరించారు. ఫెలోషిప్ పెద్దలు మరియు కమిటీ మరియు పలువురి సమక్షంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్,బ్యాగులు,సేవకురాండ్రులకు చీరలు, సేవకులకు వస్త్రాలు పంపిణీ చేశారు. తదుపరినియోజకవర్గంలో నుండి వచ్చిన పెద్దలను, ఫెలోషిప్ లోని పలువురు పెద్దలను కమిటీ సభ్యులను పలువురిని దృశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రేమ విందుతో ఈ కార్యక్రమం ముగించబడింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి బాబురావు, వైస్ ప్రెసిడెంట్ జి దావీదు,సెక్రటరీ కె ప్రదీప్ చంద్ర, జాయింట్ సెక్రెటరీ జి హానోకు, ట్రెజరర్ ఎం ఆశీర్వాదం, కోఆర్డినేటర్ ఆదాము, ఎం రాంబాబు పలువురు ఫెలోషిప్ పెద్దలు, కమిటీ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానపురం లో మొదలైన క్రిస్మస్ దీపారాధన

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం ,డిసెంబర్17 క్రిస్మస్ సందర్భంగా దీపారాధన మొదలయ్యిందని సందభముగా కతోలిక క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో దీపారాధన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొంటున్నారని బేత జోసెఫ్ గారు చెప్పారు,,దీపారాధన సందర్భముగా పోస్టాఫీసు వీధి, గెడ్డ వీధి, ప్రాంతాలలో ప్రదక్షిణలో దీపాలతో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు,,అనంతరం స్లేవగుర్తులో పరిశుద్ధ పూజబలి కార్యక్రమాన్ని నిర్వహించారు,, పూజబలిలో క్రీస్తు జననం అనే అంశం పై రెవరెడ్ ఫాదర్ వెలంగిని రావు ప్రసంగించారు,, పూజబలి కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు, 2వ రోజున దీపారాధన కార్యక్రమములో గాబ్రియేల్ దేవదూత యేసుప్రభువు పుట్టుకను గూర్చిన శుభవార్తను మరియ మాతకు చెప్పుట అనే అంశం పై రెవరెండ్ ఫాదర్ రాజేంద్ర ప్రసంగించారు,పెద్ద సంఖ్యలో కతోలిక క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు,,




## బలభద్రపురం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రాజమహేంద్రవరం ఆర్డిఓ

**- గ్రామ సభలో తొమ్మిది అర్జీలు స్వీకరణ**

జనసముద్రం న్యూస్: బిక్కవోలు,డిసెంబర్:17తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజ కవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో రెవిన్యూ సదస్సు ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం ఆర్డీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లా డుతూ, ప్రజలకి సంబంధించిన భూసంబంధ సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని వాటినీ పరిష్కారం అయ్యే విధంగారెవిన్యూఅధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలి పారు. అందులో భాగంగానే రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈరోజు గ్రామ రెవెన్యూ సదస్సు లో తొమ్మిది అర్జీలు రావడం జరిగిందన్నారు. భూ సం బంధ రికార్డులను పరిశీలించడం కోసం ప్రజలు గ్రామ రెవెన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే పరిష్కారం కోసం అవ సరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సంబంధిత రికార్డులు పరిశీలిం చేందుకు ప్రజలకు, రైతులకి దిశా నిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ బి ఎస్ వి కృష్ణ, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ఎన్డీయే నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం: జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.



జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 17. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలన్నింటినీ సానుకూలంగా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో జరిగిన పెన్షనర్స్ డే ఉత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ రికవరీని తగ్గించటానికి కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, కోర్టు ఇచ్చిన తీర్పు కి అనుగుణంగా ప్రభుత్వం పెన్షనర్ల పట్ల ఎంతో సానుకూలంగా స్పందించి, 135 నెలలు కమ్యూటేషన్ రికవరీ పూర్తి చేసుకున్న పెన్షనర్లు అందరికీ రికవరీని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పట్ల ఎంత సానుకూలంగా ఉన్నదో,ఈ చర్య రుజువు చేస్తున్నదని తెలియజేశారు. అలాగే ఇతర సమస్యలను కూడా పూర్తిగా పరిష్కారం చేసే దానికి తాను కృషి చేస్తానని పెన్షనర్లకు హామీ ఇచ్చారు. . సమావేశ అధ్యక్షులు నందా నరసింహయ్య మాట్లాడుతూ క్వాంటం ఆఫ్ పెన్షన్ ద్వారా పెన్షనర్లకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు ప్రసంగిస్తూ డి.ఎస్ నకార పెన్షనర్లు అందరికీ పూజనీయుడని వారి సేవలు మరువలేనియని కొనియాడారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 75 సంవత్సరాలు వయస్సు దాటిన పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షుడు మర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ గాలిబ్, జాయింట్ సెక్రెటరీ గౌస్, డాక్టర్ వెంకటేశ్వరరావు, రామనాథ శర్మ, హుస్సేన్, రంగోజీరావు తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులు ద్వారానే భూ సమస్యల పరిష్కారం. తహసిల్దార్ శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి.. జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17లక్కిరెడ్డిపల్లి టౌన్ లో మండల తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది . తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు రెవెన్యూ సదస్సులు మంచి వేదికని తెలిపారు. రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ మీ భూమి- మీ హక్కు కార్యక్రమం క్రింద జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామం లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో ఫ్రీ హోల్డ్, మ్యూటేషన్, 22ఏ, డీకేటీ రిసర్వే ఇతర రెవెన్యూ సమస్యల పైన దృష్టి సారించాలని, రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేటందుకు కృషి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాసులు గారితో పాటు, డి ఆర్ డి ఏ పిడి సత్యనారాయణ,మండల సర్వేయార్ మదన్ మోహన్, రెవెన్యూ సిబ్బంది మరి యు టిడిపి మండల నాయకులు షేక్ ఆరిఫ్, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, ముక్తార్ ఆహమద్, కాంట్రాకర్ రాజు లక్కిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






## మాచర్ల పట్టణం లో జరిగిన ఇంధన పొదుపు 2024 వారోత్సవాలు

**- పాల్గొన్న విద్యుత్ ఏఈ సింగయ్య, విద్యుత్ ఉద్యోగులు, జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు**

జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 17.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో ఇంధన పొదుపు 2024 వారోత్సవాలు మంగళవారం జరిగాయి. ఈ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చంద్రవంక బ్రిడ్జి సమీపంలో ఉన్న కరెంట్ ఆఫీసు వద్దకు సోలార్ నిర్మిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం, విద్యుత్ పొదుపు - ప్రగతికి మలుపు , సేవ్ ఎనర్జీ - సేవ్ నేషన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్ళటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సింగయ్య, విద్యుత్ ఉద్యోగులు, పులువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



## రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంప్

**- గాలివీటి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో**

రామాపురం, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17:-రామాపురం మండలం చిట్లూరు గ్రామం పంచాయతీ పరిధిలో , రమాదేవి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును మంగళవారం టిడిపి మండల యువ గాలివీటి సురేందర్ రెడ్డి నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపిమండల యువ నాయకులు గాలివీడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... మా రమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యం పొందాలన్నారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు సాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ వెంకటరమణ వంగిమల నాగేశ్వర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## మాట్లాడుతున్న మండల సర్వేయర్ రాము నాయక్. భూ సమస్యలకు రెవెన్యూ సదస్సు లే పరిష్కారం.


పుల్లల చెరువు,డిసెంబర్ 17 జనసముద్రం న్యూస్. భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులే పరిష్కారమని మండల సర్వేయర్ రాములు నాయక్ అన్నారు.మండలంలోని చాపలమడు గు గ్రామ సచివాలయ ఆవరణలో ఉప తహసీల్దార్ కిరణ్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సు మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా సర్వేయర్ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామం లో పొలాల విషయమై రైతుల మధ్య తగాదాలు,రహదారుల సమస్యలు, ఒకరి భూమి ఒకరు ఆక్రమించుకోవడం లాంటివి ఎన్నో సమస్యలున్నాయని,అలాంటి సమస్యలన్నింటికి రెవేన్యూ సదస్సులో పరిష్కారం లభిస్తుందన్నారు.ఉప తహసీల్దార్ కిరణ్ మాట్లాడుతూ ,రైతులు ,గ్రామస్థుల సహకారంతో ఎన్నో ఏళ్లుగా జఠిలమైన భూ సమస్యలను సైతం సులువుగా పరిష్కరించడానికి ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలల తరబడి రెవిన్యూ అధికారుల చుట్టూ మీ సమస్యల పరిష్కారానికి తిరుగుతున్నారని ఆయన అన్నారు. మీ గ్రామంలో మీకు ఉన్న భూ సమస్య ఏమిటో అర్జీ రూపంలో ఇస్తే నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయసిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి : డిఈవో రాధా కిషన్

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం డిసెంబర్ 17 మెదక్ జిల్లా:

పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. మంగళవారం నాడు చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని కేజీబీవీ, చందంపేటలోని ప్రాథమిక పాఠశాల, రుద్రారం లోని ప్రాథమిక పాఠశాలలో ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి శుభ్రం చేసిన పాత్రలోనే భోజనాన్ని వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను తీసుకు రావాలి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



## అమ్మ మరణించిన.. మరణం లేనిది అమ్మ ప్రేమ..... లాయర్స్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది నర్రి స్వామి

చౌటుప్పల్ ,జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సర్వేల్-2 కీర్తిశేషులు నర్రి పున్నమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆమె భర్త నర్రి భగవంతయ్య, కుమారులు నర్రి నర్సింహ, నర్రి స్వామి కూతురు ఆది అండాలు ల ఆధ్వర్యంలో విగ్రహాన్ని సొంత ఖర్చులతో నిర్మాణం చేశారు ఈ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లేశం లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి మాజీ ఎంపీటీసీ సభ్యులు నర్రి భగవంతయ్య నర్రి నరసింహ కుటుంబ సభ్యులంతా కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నర్రి పున్నమ్మ చిన్న కుమారుడు నర్రి స్వామి మాట్లాడుతూ ఈరోజు మా స్వగ్రామంలో మా తల్లిగారు మాజీ ఎంపీటీసీ నర్రి పున్నమ్మ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషకరం కష్టజీవిగా బడుగు బలహీన వర్గాల మహిళల నాయకురాలుగా విశేషమైన కృషి చేసింది కాబట్టి ఆమె జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇది మా సొంత ఖర్చులతోని సమాజానికి స్ఫూర్తిని ఇవ్వడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. అమ్మ మరణించిన అమ్మ జ్ఞాపకాలు మరణించవు అందుకని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బంధుమిత్రులు కుల బాంధవులు అనేకమంది న్యాయవాదులు సామాజికవేత్తలు, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఆమెతో పని చేసిన అనేకమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కారంపూడి లో నిర్వహించిన నీటి సంఘం ప్రమాణ స్వీకారమహొత్సవ కార్యక్రమం

### - పాల్గొన్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రం న్యూస్, కారంపూడి, డిసెంబర్ 17.

మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి,మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు కజం సైదయ్య పాల్గొని "నీటి సంఘం డి1, డి4."అధ్యక్షులుగా పంగులూరు అంజయ్య చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా పలువురు పంగులూరి అంజయ్యని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, బూసా రామాంజనేయులు (జనసేన), తండా మస్తాన్ జానీ మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన కామ్రేడ్ చంద్ర రాజకుమారి ఆరో వర్ధంతి

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 17, నర్సరావుపేట, పల్నాడు జిల్లా.

మహిళా ఉద్యమ నేత, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ చంద్ర రాజకుమారి 6 వ వర్ధంతి నరసరావుపేట పట్టణంలోని సిపిఐ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ మహిళా సమైక్య కార్యదర్శి ఎస్ దేవి దీనమ్మ, కొండమ్మ, అదేవిధంగా సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు ,పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య తదితరులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.



## ఇంధారంలో అక్రమ మద్యం వాహనం పట్టివేత

జన సముద్రం న్యూస్ జైపూర్ –మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇంధారం మార్గ మధ్యంలో అక్రమంగా బెల్ట్ షాపులకు తరలిస్తున్న మద్యం వాహనాన్ని మంగళ వారం జైపూర్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ లు ప్రసాద్,మహేష్ లు స్వాధీనం చేసుకున్నారు.ఈ వాహనం ఇంధారం లోని నీలిమ వైన్స్ నుండి టేకుమట్ల పరిధిలో గల సంబంధిత బెల్ట్ షాప్ లకు తరలిస్తున్నట్లుగా డ్రైవర్లు ఎస్ఐ నాగరాజు విచారణలో తెలియజేశారు.ఈ మద్యం విలువ దాదాపు 40నుండి 50వేల వరకు ఉంటుందని ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్స్ తెలియజేశారు.కాగా స్వాధీనం చేసుకున్న మద్యం వాహనాన్ని మంచిర్యాల ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి తీసుకెళ్ళారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్కువ అయ్యాయని,ఈ తరహా మద్యం అక్రమ రవాణా,అక్రమ అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకొని మూసివేయాలని,అక్రమ బెల్ట్ షాప్ ల వల్ల తమ సంసారాలు ఆగం అవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## ప్రజా పాలన అని చెప్పి రాక్షస పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి

వెల్దండ,డిసెంబర్,18(జనసముద్రం న్యూస్) భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహన అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు వెల్దండ మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ లగచర్లలోని రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ ఖైదీలవలే బేడీలు వేసి వారిని జైలుకు తరలించి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం అమానుషం అని తెలియజేశారు .ఈ రాష్ట్రంలో ప్రజా పాలనా అని చెప్పి రాక్షస పాలన కొనసాగిస్తున్నా రేవంత్ రెడ్డికి త్వరలోనే రైతులు బుద్ధి చెబుతారని విమర్శించారు.తాతల కాలం నుండి వచ్చిన భూములను అప్పనంగా ప్రభుత్వానికి ఇవ్వలేము అని కరాకండిగా రైతులు చెప్పినా గానీ వినిపించుకోకుండా బలవంతంగా భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తెలంగాణ సమాజమంతా కలసిబొంద పెట్టడం ఖాయమని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ శేఖర్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్,మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి,పోలే అశోక్,నిరంజన్,మధుసూదన్ రెడ్డి,హనుమంతు, లింగం, రాజు కొండలు, శేఖర్ ,ప్రభాకర్, నాగయ్య, ఈదులపల్లి శీను,సక్రు, రవికుమార్, చెన్నయ్య, జగన్,దశరథం తదితరులు పాల్గొన్నారు

# ఆనాడు బాండ్ రాసిచ్చారు.. నేడు మాట నిలబెట్టుకొన్నారు

### రూ. 22 కోట్ల అంచనాతో గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణనికి శంకుస్థాపన చేసి భేష్ అనిపించుకొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్







ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి సీతక్క, పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా అధికారులు ఉట్నూర్ : కడెం నది పరవళ్లు తొక్కుతు గంగాపూర్ తో పాటు పరిసర గ్రామాల ప్రజల రాక పోకలకు అడ్డంకిగా మారింది. వాగు పై బ్రిడ్జి నిర్మించాలని దశబ్దాలా నుంచి ఇక్కడి ప్రజలు అనేక పోరాటాలు చేశారు. రాజకీయ నాయకులను నిలదీశారు. అయినా ఫలితం లేకుండపోయింది.అనేక మంది ఎమ్మెల్యే లు మారిన పరిస్థితి మారలేదు. ఈ నేపథ్యం లోనే గత ఏడాది శాసన సభ ఎన్నికలు వచ్చాయి.కాంగ్రెస్ అభ్యర్థి గా బరిలో దిగిన వెడ్మ భోజ్జు పటేల్ ఆ గ్రామానికి వెళ్లారు. అయితే షరా మామూలుగానే గ్రామస్థులు బ్రిడ్జి సమస్య అయన దృష్టికి తీసుకొచ్చారు. బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇస్తే ఊరు ఊరంతా మీ వెంట ఉంటామని అందుకు లిఖిత పూర్వకంగా బాండ్ పేపర్ రాసివ్వాలని షరతు పెట్టారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వెడ్మ భోజ్జు పటేల్ వెంటనే స్పందించారు. వంద రూపాయల స్టాంప్ పేపర్ పై రాసిచ్చారు. తాను గెలిచిన ఏడాది లోనే బ్రిడ్జి నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్థానని హామీ ఇచ్చారు. అనుకున్నట్టే మాట నిలబెట్టుకొన్నారు. ప్రభుత్వం తో చర్చలు జరిపి, క్షేత్ర స్థాయి పరిస్థితులు వివరించి బ్రిడ్జి నిర్మాణానికి రూ.22కోట్ల 15 లక్షలు మంజూరు చేయించారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలంలోనే మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను ఈ ప్రాంత ప్రజలు అభినందిచారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

### టప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్






( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// హుజురాబాద్ డిసెంబర్ 17)

మంగళవారం రోజు పెన్షనర్స్ డే సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ అండ్ జమ్మికుంట శాఖల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని స్థానిక సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో టాప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అధ్యక్షతన పెన్షనర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించ నైనది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ ఈరోజు పెన్షనర్స్ తమ పెన్షన్స్ రాజ్యాంగబద్ధంగా పొందడానికి మూలకారకుడైనటువంటి డి ఎస్ నకార పెన్షనర్లకు ఆరాధ్య దైవం అని వారి సేవలు అజరామరం మరియు చిరస్మరణీయమని తెలుపుతూ పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకార సేవలను కొనియాడినారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ పి ఎస్ మరియు సి.పి.ఎస్ రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేసినారు. అదేవిధంగా ఈపీఎఫ్ 95 మరియు సీఎం పిఎఫ్ 98 సింగరేణి ఉద్యోగులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు పొందునట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు. కార్యక్రమంలో జిల్లా శాఖ ట్రెజరరి ఇటువంటి తిరుమలయ్య, జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య , హుజురాబాద్ శాఖ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునురుద్దీన్, ఈ. రామస్వామి ,హుజురాబాద్ శాఖ ట్రెజరీ మండల వీరస్వామి, జమ్మికుంట శాఖ గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం ,సీనియర్ నాయకులు మారేపల్లి మొగిలయ్య ,మేక మల్ల సుధాకర్, పరాంకుశం సనత్ కుమార్, తాటిపాముల కనుకయ్య, దొంత హరికిషన్, గంగిశెట్టి సాంబయ్య, తాళ్ల పెల్లి రామకృష్ణ ,తౌటం శ్రీహరి, ఎం రవీందర్ ,ఎస్ సారభద్రస్వామి, గాజర్ల బుచ్చిరాజం, జక్కే లక్ష్మయ్య, ఓరెమ్ వీరయ్య, జాన పట్ల కాంతయ్య, మంతెన సుదర్శన్, కే రవీందర్ రెడ్డి ,వేల్పుల భాస్కర్, నల్ల రాజిరెడ్డి ,గూడూరి స్వామి, ఎస్ వెంకన్న ,ఎల్ రవీందర్ రెడ్డి ,వి వీరయ్య ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## మతిస్థిమితం కోల్పోయిన వృద్ధుడిని బంధువులకు అప్పగించిన ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ

### సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 17, మతిస్థిమితం కోల్పోయి రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళుతున్న వృద్ధుడిని కొన్ని రోజుల క్రితం ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ చేరదీసి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయము కల్పించారు. వృద్ధుడి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వృద్ధుడి బంధువుల ఆచూకీ కోసం సోషల్ మీడియాను ఆశ్రయించారు.అది చూసిన కుటుంబ సభ్యులు మధిర పట్టణం లోని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ అనాధ ఆశ్రమానికి వచ్చి వారి తండ్రి మంకు గురవయ్య 80 గా గుర్తించి ఆనందభాష్పాలతో కుమారుడు మంకు నరసింహారావు తండ్రిని తీసుకువెళ్లారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా వన్నాయి పాలెం గ్రామానికి చెందిన గురవయ్య కొన్ని రోజుల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్లిపోయాడు చుట్టుపక్కల ఎంత గాలించిన సమాచారం తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. మతిస్థిమితం కోల్పోయిన వృద్ధుడి ఫోటో తదితర వివరాలను సోషల్ మీడియాలో ఆర్కే ఫౌండేషన్ వారు తెలియజేయగా గుంటూరు జిల్లా కోవిడ్ ఫైటర్స్ అల్లాబక్షు ద్వారా తమ తండ్రి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నాడని తెలిసి సంతోషంతో తండ్రిని తీసుకుని వెళ్లారు. కన్న తల్లిదండ్రులను కూడా పట్టించుకోకుండా నిర్దాక్షిణ్యంగా వదిలి వేస్తున్న ఇటువంటి సమయంలో.. ఒక వృద్ధుడిని కాపాడి సపరియలు చేసి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ జ్యోతి లను పలువురు అభినందించారు. RK foundation 7702649709.



## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీలకు దుప్పట్ల పంపిణీ.

జన సముద్రం న్యూస్, మణుగూరు ,డిసెంబర్ 17.

దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధా ఆధ్వర్యంలో 1000 మంది ఆదివాసులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మణుగూరు మండలం, అన్నారం గ్రామంలో దుప్పట్ల కార్యక్రమం జరిగింది. శ్రీ దత్త వ్యూ మెన్ సర్వీసెస్ సేవాదళ్, హైదరాబాద్ వారి సహకారంతో దుప్పట్ల పంపిణీ నిర్వహించామని చైర్మన్ తెలిపారు.ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధా మాట్లాడుతూ మణుగూరు సబ్ డివిజన్ లోని అశ్వాపురం మణుగూరు పినపాక కరకగూడెం తదితర మండలాల్లో ఆదివాసి గ్రామాలలో రోడ్డు ,కరెంటు, విద్యా, వైద్య సౌకర్యాలు లేవని,పాఠశాల సౌకర్యాలు లేక చిన్న పిల్లలు తల్లిదండ్రులతో వేటకు వెళుతున్నారని అన్నారు. పాఠశాలల్లో సౌకర్యాలు ఏర్పాటు చేసి చదువు అందించాలని కోరారు. పెద్దల సహకారంతో ఉచిత బట్టల పంపిణీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. పిహెచ్సి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించగా సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించామని డాక్టర్ శివకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వాలంటీర్లు, వెయ్యి మందికి పైగా ఆదివాసీ గ్రామస్తులు, హైదరాబాద్ సేవాదళ్ బృందం పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ బొమ్మరపుసురేష్ తండ్రి హార్ధిక దేహానికి పూలమాల నివాళులు ఇచ్చిన ఎమ్మెల్యే

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి భువనగిరి మండలంలోని

తాజ్పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బీ.ఆర్.ఎస్ నాయకులు బొమ్మారపు సురేష్ గారి తండ్రి పరమపదయించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మరియు బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి వారి తండ్రి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు డాఎం ర్యాకెల శ్రీనివాస్, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, అబ్బగాని వెంకట్, నీల ఓంప్రకాష్, జక్క రఘువేందర్ రెడ్డి, సందెల సుధాకర్, జడల యశీల్, ఎనబోయిన ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కొండల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మేడిగడ్డ తాండలో ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వే సర్వే చేస్తున్న మండల ఎంపీడీఓ కుసుమ. మాధురి

జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు కృషిచేస్తున్నామని అమనగల్లు మండల ఎంపీడీఓ కుసుమ.మాధురి.పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మేడిగడ్డ తాండ. గ్రామ పంచాయతీ ఇందిరమ్మ పథకం ఇండ్ల సర్వేలో భాగంగా ఎంపీడీఓ కుసుమ. మాధురి. ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తు ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేసే లక్ష్యంగా పని చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటయ్య .ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్. రాథోడ్. మాజీ ఉపసర్పంచ్ మల్లేష్.ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్. తదితరులు పాల్గొన్నారు.



## లగచర్ల రైతులకు మద్దతుగా బిఆర్ఎస్


జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్. ఆమనగల్లు పట్టణంలో మున్సిపల్ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది ..కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్,సీనియర్ నాయకులు, గుత్తి బాలస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్,వస్పుల సాయిలు, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు, ఎనమల్ల రమేష్,గణేష్, శంకర్, పరమేష్, పంతునాయక్ , శివ తదితరులు పాల్గొన్నారు...



## సొంతగూటికి చేరిన మహిళా నాయకురాలు రమాదేవి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// హుజురాబాద్ డిసెంబర్ 17)

బీజేపీ మాజీ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు ఈదులకంటి రమాదేవి నేడు తిరిగి తన సొంత గూటికి చేరారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు కొమురయ్య మరియు పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని బీజేపీ పార్టీలో చేరటం జరిగింది, ఈ దేశాన్ని అవినీతి రహిత దేశంగా మార్చేది ఒక్క మోడీ అని అందుకే తిరిగి బిజెపిలో చేరుతున్నట్టు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఈదులకంటి నరేందర్ రెడ్డి, సెక్రటరీ నరాల రాజశేఖర్, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, ఆవుల సదయ్య, ఐత సందీప్, వంగ రమ-వెంకట్రమణరెడ్డి, అరుంధతి, పద్మ,లక్ష్మణ్ తదితరులు పాల్గొనటం జరిగింది..



## ఎర్రుపాలెం తహసీల్దార్ వారి కార్యాలయంలో కలిసిన సమగ్ర సర్వే లో పాల్గొన్న ఉపాధ్యాయిని , ఉపాద్యాయులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం డిసెంబర్ 17 ఈ రోజు ఎర్రుపాలెం మండలం తాసిల్దార్ గారిని కలిసి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయినందున సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని అలాగే సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన గౌరవ వేతనం నిధులను వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనుమోలు కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు కార్యదర్శి సుబ్బరామరాజు గార్లు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు

### రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి-

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి

### రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 17మధిర : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు- సభ్యురాలు బెజవాడ రవిబాబు -మందడపు రాణి అన్నారు.రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అనుబంధ తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్)ఆధ్వర్యంలో మంగళవారం మధిర తహశిల్దార్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ, రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు.ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు.తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు.ధరణి పోర్టలపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం,శిలువేరు శ్రీనివాసరావు, మచ్చ వెంకటేశ్వరరావు, రంగు నాగ కృష్ణ, పొన్నవెల్లి అప్పారావు,ఎస్ కే కొండ,సుజాత, పరుచూరి రామారావు,నాగలక్ష్మి, కిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపై నిరసన ఆందోళన చేసిన సిపిఐ పార్టీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రభుత్వ సర్వే ఫార్మేట్ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ప్రభుత్వ ఇంటి పట్టాలు ఉన్నవారిని మాత్రమే ఇందిరమ్మ లబ్ధిదారుల అర్హులు గా గుర్తించాలని ఉన్నతాధికారుల ఆకస్మిక ఆదేశాల పేరుతో చేపట్టిన సర్వే అధికారులను నిలదీసి నిరసన ఆందోళన చేసిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మరియు 22వ వార్డు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులుఇంటి పన్ను కరెంటు బిల్లు సాదా బైనమా తోపాటు ఇలాంటి డాక్యుమెంట్లు లేకున్నా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న అర్హులైన పేదలందరినీ ఇందిరమ్మ పథకం అర్హులుగా గుర్తించేల్సిం దే అని డిమాండ్ చేసిన సిపిఐ మున్సిపల్ లో లీడర్ బి అజయ్ సారధి రెడ్డి 22వ వార్డులో కొద్దిసేపు నిలిపివేసిన ఇందిరమ్మ ఇంటి సర్వేఎట్టకేలకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ సర్వే నిబంధనల ప్రకారమే నిర్వహిస్తామని వెల్లడి అనంతరం 22వ వార్డులో యధావిధిగా కొనసాగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వే... ఆందోళనలు పెరుగు కుమార్ పాండురంగ చారి చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి ఎండి మహమూద్ కందుకూరి లక్ష్మీనరసు షరీఫ్ డి రమేష్ కాలనీ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారుసెల్ ఫోన్ ద్వారా కమిషనర్ తో మాట్లాడిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా వార్డు ఆఫీసర్లు సర్వే నిర్వహించాలని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఉండాలని ఇంటి పన్నుల రసీదులు మరియు కరెంటు బిల్లుల రసీదులన్ని పరిగణలోకి తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఫోన్ లో కమిషనర్ గారిని బి అజయ్ సారధి రెడ్డి కోరారు ఫోన్లో స్పందించిన కమిషనర్ ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా ఇందిరమ్మ ఇంటింటి సర్వ కొనసాగించబడుతుందని తెలిపారు

## భారత రాజ్యాంగ నిర్మాత.... భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి. వినతి పత్రం



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 మహబూబబాద్ పట్టణ పరిధిలో తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి అగచర్ల రైతన్నలను కాపాడాలని విజ్ఞప్తి...భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోంది. ఈ కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని, మీరు బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నాం. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని అగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓ.సారీ సారా, విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి, తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు.తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా... నిరంకుశంగా, పాషవికంగా పేద రైతన్నల పైన మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ... తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణిచివేతను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల అదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తెస్తున్నాము. అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి. వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ. అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నాం...భారత రాష్ట్ర సమితి(ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలు అణిచివేతకు గురిఅవుతున్న లగచర్ల బాధితుల తరపున) భారత రాజ్యాంగ నిర్మాత.... భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

## కామ్రేడ్ దర్గ్య నాయక్ కు నివాళులు



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 17 మహబూబాబాద్ జిల్లా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భానుతు వెంకన్న, భూక్యా హరి నాయక్ గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్, గిరిజన సంఘం నాయకులు కిషన్ నాయక్.తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ జాటోత్ దర్గ్యా నాయక్.(107) డిసెంబర్16 సాయంత్రం 7 గంటలకు ధర్మపురం తండా దేవరుప్పుల మండలం జనగామ జిల్లా లో తుది శ్వాస విడిచారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగినటువంటి మహత్తరమైన పోరాటంలో మట్టి మనసులను ఏకం చేసి ఎర్రజెండా చేత పట్టించి పోరాటంలో పాల్గొన్నారు. దున్నేవాడికి భూమి కావాలని నైజాం రజాకారుల ఆగడాల అరికట్టాలని వారి దోపిడికి వ్యతిరేకంగా బందుకు చేతపట్టిన వీరుడు దర్గ్యా నాయక్. మూడు సంవత్సరాలు అజ్ఞాతవాసంలో 8 సంవత్సరాలు జైల్లో, ఐదు ఫైరింగ్ లలో మూడు దఫాలుగా సర్పంచ్ గా కొనసాగాడు. పేద ప్రజలకు సేవలు అందించాడు. పేదల పక్షాన పోరాటం చేసి హక్కుల కోసం జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఆ హక్కులు నేటికి పేదలకు అందకపోవడంతో మరో పోరాటాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటి కాలంలో అనేక పార్టీలు మారుతున్న అనేక ప్రలోభాలకు బొంగిపోతున్న ఈ తరుణంలో మొక్కవోని దీక్షతో పట్టినటువంటి ఎర్రజెండాను ఇడవకుండా తుది శ్వాస వరకు ప్రజల కోసం నిలిచినటువంటి నాయకుడు దర్గ్య నాయక్. చివరి కాలంలో సామాజిక విలువల కోసం జరిగినటువంటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజం మారాలని ప్రజల హక్కులు దక్కాలని పేదల రాజ్యం రావాలని వారుకన్న కలలుగన్నారు వారి కలను నిజం చేయాలి. జాతీయ వనరులను ప్రైవేటుపరం చేస్తున్న ఈ తరుణంలో మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని వారు అన్నారు. వారి పోరాటానికి స్మరించుకునే విధంగా స్థూపాన్ని ఏర్పాటు చేస్తామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో వెంకన్న, ఉపేందర్, రమేష్, నిరోషా తదితరులు పాల్గొన్నారు



## నియామక పత్రం అందిస్తున్న అందోజు శ్రీనివాస్ చారి

వెల్దండ,డిసెంబర్,18(జనసముద్రం న్యూస్) వెల్దండ మండలపరిధిలోని కుప్పగండ్ల 117 ,A బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడిగా చింతల సురేష్ రెడ్డిని గ్రామవాసులు ఎన్నుకున్నారు,అనంతరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు,అలాగే నాకు ఈ అవకాశం ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు ఈ కార్యక్రమంలో మట్ట పరమేష్ రాజేందర్ రెడ్డి సుబ్బయ్య గౌడ్, రమేష్,రాజు,పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.17,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలోని హొలీయా దాసరి కాలినీకి చెందిన టంటం నర్సమ్మ పరమపదించటం జరిగింది.వారి పార్తీవ దేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య,హొలీయా దాసరి రాష్ట్ర అధ్యక్షుడు టంటం జహంగీర్,మాజీ ఎంపీటీసీ భార్గవ్,మాజీ వార్డు సభ్యుడు టంటం రాఘవేందర్, టంటం రఘు (పెద్ద ),టంటం రాజు,బీబీనగర్ హోలియా దాసరి సంఘం సభ్యులు,తదితరులు పాల్గొనటం జరిగింది.

# వేడుకల జరిగిన పాదోన్నతి సంబరాలు

- ఘనంగా ఆహ్వానించిన ఎస్పీ మరియు అధికారులు
-ఎస్పీ గా పాదోన్నతి పొందిన అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ని ఘనంగా ఆహ్వానం పలికిన ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17

మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ గా జనవరి 2వ తేదీ ,2022 లో విధులలో చేరి రెండు సంవత్సరాలు జిల్లా లో సేవలు అందించినరు.
ఇప్పుడుఎస్పీగాపాదోన్నతిపొందినందుకుఎంతోఆనందంగా ఉంది అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.
ఈ సందర్భంగా ఆయనను జిల్లా పోలీస్ కార్యాలయం గేట్ వద్ద నుండి ఎస్పీ ఛాంబర్ వరకు బ్యాండ్ మేళలతో ఊరేగింపు గా ఘనంగా ఆహ్వానం పలికారు.
అనంతరం. ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ని మరియు జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది.
ఈ నెల 31 వ తేదీన రిటైర్మెంట్ ఉండగా ఎస్పీ గా పాదోన్నది పొందినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎస్పీ జోగుల చెన్నయ్య ఆనందం వ్యక్తం చేసారు.
తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ కి మరియు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం సిండికేట్ దారులపై చర్యలు తీసుకోవాలి

## ప్రపంచ వినియోగదారుల హక్కుల కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్



( జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 17 హుజురాబాద్)

హుజురాబాద్ తో పాటు జిల్లాలోని పట్టణాల్లోని, మండల కేంద్రాల్లోని వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్ గా మారి ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్న విషయంలో ఎక్సైజ్ శాఖ సూపరింటెండ్ చర్యలు తీసుకోవాలని ప్రపంచ వినియోగదారుల హక్కుల కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్ కోరారు. మంగళవారం ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కరీంనగర్ జిల్లా సూపరింటెండెంట్ కు రిజిస్టర్ పోస్టు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విచ్చలవిడిగా సిండికేట్ దందా కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మధ్యకాలంలో సిండికేట్ దందాపై వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిండికేట్ దందాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# తెలంగాణ పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు సికింద్రాబాద్ శ్రీ హరిహర కళా మందిర్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి బిక్షపతి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కుల బాంధవుల సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు పద్మశాలి కులానికి నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేశారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17

రిటైర్డ్ ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మహేష్ అన్నారు. జన్నారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో పెన్షనర్స్ డే ను నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు వారికి వచ్చే నగదును బ్యాంకులలో డిపాజిట్ చేసుకుంటే మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వినతి పత్రం సమర్పించిన టిఆర్ఎస్ నాయకులు

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17

లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ జన్నారం మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు వారు జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్ దినదిన గండం

## ,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.17)

జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం కీసర బీసీ బాలికల గురుకులంలో విద్యార్థినులకు విద్యార్థినిలకు ఎలకలు కరిచిన ఘటనపై గురుకులంలోకి బాధిత విద్యార్థినులను బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు కీసర మండల నాయకులు నల్ల వెంక రెడ్డి లతో కలిసి పరామర్శించే ప్రయత్నం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి.విద్యార్థినులను కలిసే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనునిత్యం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం పరిపాటి అయ్యింది.తెలంగాణలో మనుషులు ఎనుకున్న ప్రభుత్వం ఎలకలు పిల్లలు లాంటి జంతుజాలం వైపున ఉన్నటుగా వ్యవహరిస్తుంది,సంక్షేమ హాస్టళ్ళు విద్యను అభ్యసించే విద్యార్థినుల కొరకు కాకుండా ఎలుకలకు నివాసాలు ఉన్న పరిస్థితి తేటతెల్లం అవుతుంది అని పోలీసుల ద్వారా తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇట్టి విషయాలు ప్రజా బహుళ్యంలోకి వస్తె రేవంత్ సర్కారు పతనం కాయం అవుతుందనే బయంతో వాటిని మరుగున పరిచే ప్రయత్నం చేస్తున్నారు.ఎలుకలు కరిచి 7 మంది విద్యార్థినులు టీటీ ఇంజెక్షన్లు తీసుకున్నట్టు ప్రభుత్వ ఆసుపత్రి రికార్డులు స్పష్టం చేస్తుంటే పోలీసులు,అధికార్లు మాత్రం బొంకుడు సమాధానాలతో మభ్య పెడుతున్నారు.ఒకవైపు ఇట్లాంటి హీనమైన పరిస్థితులు ఉంటే డైట్ చార్జీల పెంపు,కామోస్టిక్ చార్జీల పెంపు అని పాలభిషేకాలు చేయించుకోవడం సిగ్గుమాలిన చర్య.పరిస్థితులు మెరుగు పడే వరకు తెలంగాణ విద్యార్థి సమాజం పక్షాన పోరాటం కొనసాగుతుందన్నారు.

# రైతులపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు రేవంత్ రెడ్డి

## లగచర్ల రైతులను అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము:-మండల బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

బీబీనగర్మండలకేంద్రంలోరైతులుఅరెస్టు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులను విడుదల చేయాలని అక్రమంగా కేసులు పెట్టిన ఎత్తివేయాలని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళలర్పించిఅనంతరంవినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు వారు మాట్లాడుతూ రైతులు జైల్లో ఉన్న పట్టించుకోవా..?తెలంగాణలో లాఠీరాజ్యం..లూటీ రాజ్యం నడుస్తుంది అని అన్నారు.లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించినందుకు నిరసనగా మరియు వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత.రైతన్న చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరంకుశ,అణచివేత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ పై తిట్లు–దేవుళ్ళ మీద ఓట్టులు – హామీలకు తూట్లు తప్ప ఆయన చేసింది ఏమీ లేదు




రాష్ట్రానికి.ఇవాళ రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాలికి వదిలేసినాడు ఇప్పటికే 53 మంది విద్యార్థులను పొట్టను పెట్టుకున్న దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.అరాచక,దుర్మార్గ,నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,చెయ్యని తప్పునకు, కేవలంతమభూమితమకేఉండాలనికోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించినపాపానికికొడంగల్నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన,దళిత,బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్రెడ్డిదని దుయ్యబట్టారు.తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి,వారిని థర్డ్ డిగ్రీ టార్చర్కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల ప్రభాకర్,గాదె నరేందర్ రెడ్డి,మాజీ మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,మాజీ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ & పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్,సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,గూదెశ్రీశైలం,ముసుకుంట్ల సత్యనారాయణ,గోలి సంతోష్ రెడ్డి,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మద్దూరి జంగయ్య,చెరుకు బాలరాజు గౌడ్,దేవరకొండ శ్రీనివాస్,జక్కి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపని బీజేపీ

- బీసీలంటే ఎందుకింత వ్యతిరేకత?
- బీసీల అభివృద్ధి ఇష్టం లేదా?
- బీసీల ఉద్యమమంటే ఎందుకింత చులకన?
- బీజేపీ ప్రభుత్వం ఒక తీరు.. కింది స్థాయి క్యాడర్ ఇంకో తీరు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఇలాకాలోనే ఎందుకీ పక్షపాతం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి
//హుజూరాబాద్, డిసెంబర్ 17)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుజక్కనిసంజయ్ఆధ్వర్యంలో హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సత్యాగ్రహ దీక్షకు సబ్బండ వర్గాల మద్దతు లభించింది. బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే నినాదంతో చేపట్టిన దీక్షకు బీసీలతో పాటు, ఎస్సీ ఎస్టీ బహుజన వర్గాల సంపూర్ణ మద్దతు లభించింది. పార్టీలకుఅతీతంగా,కులాలకు అతీతంగా మేమున్నం అంటూ దీక్షకు సంఘీభావం తెలిపారు.
ఆఖరికి అధికార పార్టీ నేతలు సైతం బీసీలు ఎందుకు వెనకబడాలని ముందుకు వచ్చినా.. బీజేపీ నాయకులు మాత్రం బీసీలు బాయ్ కాట్ అన్నట్లుగానే సభకు దూరంగా ఉన్నారు. చేతల్లో సాయం చేయకపోయినా.. కనీసం మాట సాయం కూడా బీసీల సభకు అందకపోవడం బీజేపీలోని బీసీలు సైతం విస్మయానికి గురి చేసే అంశం. జిల్లా స్థాయి నాయకత్వం, పట్టణ స్థాయి నాయకులు బీసీలు కాకపోవడమేనా అనే అనుమానాలు, కొత్త చర్చ పొలిటికల్ సర్కిల్లో జరుగుతోంది. బీజేపీ ఎన్నికల హామీలలో భాగంగా బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని, ప్రధాని సైతం బీసీ బిడ్డే అని ప్రగల్భాలు పలికినా..ఆచరణలోమాత్రంశూన్యమనేఅనుమానాలు సగటు సామాన్యులకు కలుగుతున్నాయి. ఓవైపు పీఎం విశ్వకర్మయోజనతో.. రెక్కాడితే కాని డొక్కాడని బడుగు జీవులకు బీజేపీ ప్రభుత్వం దగ్గరవుతుంటే గ్రౌండ్ రియాలిటీ మాత్రం మరోలా ఉంది. ఈ ఉద్యమంతో బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందా అని అంటే దక్కొచ్చు, దక్కకపోవచ్చు కానీ, స్థానికంగా మాత్రం బీజేపీ బీసీలకు వ్యతిరేకమనే మాట స్పష్టంగా తెలుస్తోంది. పూర్తి స్థాయిలో మద్దతు కాకపోయినా, కనీసం సంఘీభావం తెలిపితే గౌరవప్రదంగా ఉండేదని ఓ వాదన. ఎస్సీ ఎస్టీ, బీసీల ఉద్యమాలకు బీజేపీ నాయకులు దూరంగా ఉండడమే కాక, ఖరాఖండిగా రాలేమని చెప్పే చరిత్ర వీళ్లకే దక్కుతుందని ఉద్యమాల నిర్వాహకులు సైతం ముక్కున వేలేసుకునే పరిస్థితి ఉంది. మరి ఈ నాయకులు ఇలా ఉంటే రాబోయే ఎన్నికల్లో బీసీల దారెటు అనే అనుమానాలు రాక తప్పదం లేదు. మరి బీజేపీలో బీసీలు లేరా అంటే.. ఇసుక పోస్తే రాలనంత మందున్నా, వారిని కంట్రోల్ చేసేది మాత్రం ఉన్నత వర్గాలే అనే డౌట్ ప్రతీ ఒక్కరిలో మెదులుతోంది. ఏది ఏమైనా రాష్ట్ర స్థాయి ఉద్యమానికి తెర లేపిన బీసీ సత్యాగ్రహ దీక్ష సక్సెస్ కావాలని ప్రతీ పౌరుని ఆకాంక్షగా కనిపిస్తోంది. మరి ఇలాంటి నాయకులకు బీసీలు బుద్ధి చెపుతారా లేదా అన్నది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

# క్రియేటివ్ క్లబ్, సైన్స్ పట్ల ప్లాస్టిక్ రీసైక్లింగ్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న

- విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకతను వెలికితీస్తున్న
- ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ స్రవంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17

ప్రథమ్ఎడ్యుకేషన్ఫౌండేషన్ఆధ్వర్యంలోమహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా సైన్స్ పట్ల ప్లాస్టిక్ రీసైక్లింగ్ కొత్త రకాల అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కో–ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని విద్యార్థుల్లో ఇలాంటి నైపుణ్యాలను వెలికి తీస్తూ ఉంటాము. అందులో భాగంగా పిల్లలు ఎలా చేశారు అనేదాని గురించి




ప్రథం స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మహారాష్ట్ర నుండి క్రియేటివ్ క్లబ్ సంబంధించిన మెంబెర్స్ తాటి మల్లయ్య వచ్చి పాఠశాల విద్యార్థుల నైపుణ్యతను పరీక్షించుకున్నారు.
అదేవిధంగా పిల్లలతో మాట్లాడుతూ వివిధ రకాల సైన్స్ గురించి అవగాహన కల్పించారు. సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుమందులశ్రీరాములు స్వచ్ఛంద సంస్థవారుచేస్తున్నటువంటిఈ మంచి కార్యక్రమానికి అభినందించారు. మేము ఇలాంటి కార్యక్రమంలు చూడలేదు పిల్లలకు చాలా రకాల అవగాహన, ఆకర్షణీయంగా ఈ కార్యక్రమాలు కల్పిస్తున్నారు అని అభినందించారు.
ఈ రీసైకిలింగ్ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలు వారి యొక్క అభిప్రాయాన్ని మాటల్లో వర్ణించలేకపోయారు. ఇలాంటి ఎక్స్పరిమెంట్స్ మేము ఎప్పుడు చూడలేదు, టీవీలలో పేపర్లో చూడడం తప్ప మేము ఎప్పుడూ ఇలా చేయలేదు, ఇది చేస్తుంటే మాకు చాలా ఎక్సైట్మెంట్ గా అనిపించింది. ఇలాంటి రకరకాల ఎక్స్పరిమెంట్స్ మాకు ఎప్పుడు నేర్పిస్తూ ఉండాలని పిల్లలుప్రథమ్ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారిని కోరారు.

# బీసీ ఆశ్రమానికి సరైన రోడ్డు మార్గం లేక విద్యార్థులు కు ఉపాధ్యాయులకు అవస్తాలు


## 300 మీటర్ల అదనపు కాలి నడక

ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 17,
( జనసముద్రం న్యూస్)

ఖానాపూర్ నియోజకవర్గంలోని గల జన్నారం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్, ఆశ్రమ పాఠశాల మధ్యలో, బీసీ హాస్టల్ కు సరైన రోడ్డు సౌకర్యం లేనందున పిచ్చి మొక్కలు నిలిచి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ ఎంతమంది సర్పంచులు, మండల నాయకులు, అధికారులు మారిన బిసి హాస్టల్ రోడ్డు ఇప్పటివరకు మారకపోవడం గమనార్ధం. జన్నారం పోలీస్ స్టేషన్, ఆశ్రమ పాఠశాల మధ్యలో నుండి 12 నుంచి 15 ఫీట్ల దారి 15 సంవత్సరాల క్రితమే మెయిన్ రోడ్డు నుండి బీసీ హాస్టల్ కు రవాణా సౌకర్య విద్యార్థుల నిమిత్తం నిర్మించబడింది. గత శనివారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ బీసీ హాస్టల్ ను సందర్శించిన సందర్భంగా నామమాత్రంగా గ్రామపంచాయతీ ఈవో బీసీ హాస్టల్ దారిని చేశారు. జన్నారం మండల ప్రజా అభివృద్ధి అధికారి ఆశ్రమ



పాఠశాలను పలుసార్లు పర్యవేక్షించి తనిఖీలు నిర్వహించిన బీసీ హాస్టల్ దారి వెంట పిచ్చి మొక్కలుతొలగించేవాటిపైనిర్ణయం తీసుకోకపోవడం పలు రకాలుగా మండల బీసీ సంఘం నాయకులు అనుకుంటున్నారు ఇప్పటివరకు ఆ దారిని అధికారులు పట్టించుకోకపోవడం వలన పట్టణ ప్రజలు దూర ప్రాంత తమ పిల్లలను చూసుకోవడం రావాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు నానా అవస్థలు పడి 300 250 మీటర్లు ఆధానంగా వెళుతూ ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. జన్నారం మండలంలో రాష్ట్రస్థాయి బిసి సంఘ నాయకులు ఉన్నప్పటికీ, బీసీ హాస్టల్ అభివృద్ధి సబ్బండ కులాల



విద్యార్థుల భవనం ఎలా ఉంది అనేది చూడకపోవడంపై బీసీ సంఘం మండల నాయకులుగుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా మంచిర్యాల జిల్లా కలెక్టర్, డీఈవో, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మండల ఎంఈఓ, బిసి హాస్టల్ ప్రధానోపాధ్యాయులు, అధికారులు స్పందించి, జన్నారం మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న బీసీ హాస్టల్ కు సిసి రోడ్ నిర్మాణం అయ్యేవిధంగాచేయాలని, విద్యార్థులు తల్లిదండ్రులు, మండల బీసీ సంఘం నాయకులు, వెంటనే అయ్యేలా చూడాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ (సిఎం కప్) క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ (సిఎం కప్) క్రిడల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో లిఅదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కే.వీర బ్రహ్మాచారి, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి రావు సంబంధిత అధికారులతో కలిసి సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించారు,



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 21 వరకు మహబూబాబాద్ జిల్లా స్థాయి ముఖ్యమంత్రి ఛాంపియన్షిప్ ట్రోఫీ, సీఎం కప్ క్రీడాలునిర్వహించడం జరుగుతుందని, అందుకోసం జిల్లాలో ఉన్న పాఠశాలలు, గ్రామస్థాయిలో యువతి, యువకులు రిజిస్టర్ చేసుకొని మండల స్థాయి నుండి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈనెల 19 నుండి 21 వరకు మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని, సూచించారు,

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు, క్రీడలు జరుగు ప్రదేశంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ,రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు,

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు,

ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా క్రీడల అధికారి నీ జ్యోతి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా వైద్యాధికారిడాక్టర్ మురళీధర్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించిన ఎఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్17:
గ్రామపంచాయతీ కార్మికు న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయాలని కోరుతూ ఈరోజు చలో హైదరాబాద్ అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ కల్పించాలని బీమా సౌకర్యం కల్పించాలన్నారు పేద బడుగు బలహీన వర్గాల సంబంధించిన కార్మికులు చాలామంది గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్నారు. వారి పట్ల ప్రభుత్వం మొండిగా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రామపంచాయతీ



కార్మికులకు ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలి ఈ కార్యక్రమంలో అశోక్ పెంటయ్య బాలరాజ్ లక్ష్మయ్య శంకర్ మొగులయ్య దుర్గయ్య నర్సింలు సాయిలు లాజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల కొరకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరణ



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్.17
మహబూబబాద్ జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఫార్మసీ మహిళా కళాశాల మహబూబాబాద్ నందు బి. ఫార్మసీ బోధనాంశములలో ఫార్మస్యూటిక్స్(1), ఫార్మకాలజి (1), ఫార్మకెమిస్ట్రీ (1) 2024-25 విద్యా సంవత్సరమునకు గాను అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని, అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు బి. పార్మసీ, యం. ఫార్మసీ మరియు సర్వీస్ సర్టిఫికేట్స్ జిరాక్స్ ప్రతుల్ని తేది. 21/12/2024 సాయంత్రం 4:00 గంటల లోపు కళాశాల కార్యాలయంలో సమర్పించగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. స్వప్న రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అనంతరం ఉద్యోగం చేస్తున్న యువకుల అనుభవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17
మహబూబాబాద్ జిల్లాలో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఉన్న యువతి, యువకులు పదవతరగతి పాస్ లేదా ఫెయిల్ అయి ఇంటి దగ్గరే ఉండి ఇలాంటి పనిచేయకుండా ఖాళీగా ఉన్న నిరుపేద పిల్లలకు ఉచిత భోజన సదుపాయం ఒకేషనల్ కోచింగ్ లు ఇప్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో భూక్యా స్వప్న, నివాసం నేరడ బూరుకుంటాతండా కు చెందిన స్వప్న అనే అమ్మాయి మాట్లాడుతూ మా తల్లి తండ్రులు వ్యవసాయం చేస్తారు నేను డిప్లొమా చేసి,



కాలిగా ఉన్న సమయంలో స్రవంతి మేడం కలిశారు. నాకు ప్రథమ్ గురించి వివరించారు నాకు బ్యూటిషియన్ కోర్స్ గురించి చాలా బాగా వివరించి చెప్పారు. నన్ను స్రవంతి మేడం భద్రాచలంలో బ్యూటిషన్ శిక్షణ కేంద్రం నందు వెళ్ళి జాయిన్ చేపించారు.నెల రోజుల శిక్షణ తీసుకున్న అనంతరం ఉద్యోగ అవకాశం తిరుపతిలో ఉద్యోగం సంపాదించాను. అనంతరం సంవత్సరం తిరుపతిలో ఉద్యోగం చేసి, నాకు దూరం అవ్వడం వాళ్ళ ఇపుడు 3 సంవత్సరాలనుండి వరంగల్ లో గ్రీన్ ట్రెండ్స్ పార్లర్ లో ఉద్యోగం చేస్తున్నాను నెలకు 20,000 జీతం తీసుకుంటున్నాను. నాకు చాలా హ్యాపీ గా ఉంది మా అమ్మ నాన్న లకు చేదోడు వాడొడుగా ఉంటున్నా. నేను ఇలా ఉండడానికి స్రవంతి మేడం కారణం. తాను కలవకపోయి ఉండి ఉంటే నేను ఖాళీగా ఉద్యోగం లేకుండా ఊరిలోనే ఉండే దాని కావచ్చు అదే చెప్పారు.

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం అరెస్ట్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 17
నూతనంగా ప్రవేశపెట్టిన దోస్తులు ఆన్లైన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉన్నత విద్యా మండలి ముందు చేపట్టే ధర్నా కార్యక్రమానికి హాజరు కావడానికి వెళుతున్న సందర్భంలో జన్నారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది
ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ అక్రమఅరెస్టులనుమేధావులు ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాల్సిందిగా కోరారు




## అమ్మవారికి వెండి అభయ హస్తము పుస్తకము వితరణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి వెండి అభయ హస్తం వెండి పుస్తకాన్ని వితరణచేసి భక్తిని చాటుకున్నారు ఈమెరకు చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం విజయ కొమురెల్లారెడ్డి అలియాస్ జీకే రెడ్డి దంపతుల కూతుర్లు దూదిపాల సృజన ఏనుగు సుజాత సాఫ్ట్వేర్ ఉద్యోగులు అమ్మవారిపై భక్తు ప్రపత్తులతో వెండి అభయ హస్తాన్ని అమ్మవారు ధరించే పుస్తకాన్ని బహుకరించారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లకు వాటిని అందజేశారు ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించి వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని దీవించారు మరికొంత దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ ఉద్యోగులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా పెన్షనర్స్ డే



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:డిసెంబర్17:
జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షన్ దారులకు పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెన్షనర్సఅసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ రాజమల్లయ్య మాట్లాడుతూ ఒకప్పటి ప్రభుత్వ ఉద్యోగులు అందించిన సేవలు నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నా రు. ఉత్తమ సమాజ నిర్మాణంలో పెన్షనర్స్ పాత్ర మరువలేనిదన్నారు. పెన్షనర్స్ ఐకమత్యంతో రాబోయే రోజుల్లో తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం సభ్యులు అన్నం రంగన్న, దయానంద్ లు సీనియర్ సభ్యురాలు వొజ్జల ప్రమీల చంద్రమౌళి లను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ పాల్గొన్నారు.

## స్థానిక దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

శేరిలింగంపల్లి,
డిసెంబర్ 17 జనసముద్రం న్యూస్
తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని సంధ్య రాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న స్థానిక దివ్యాంగులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలకు తెలపడం లేదని సంక్షేమ పథకాలు కూడా ఇవ్వడం లేరని తెలిపారు. డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించినప్పటికీ స్థానికులకు తెలియజేయలేదని హాస్టల్స్ లలో ఉండే వారికి ఇతర జిల్లాల వారికి అన్నిటిలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని స్థానికులను పట్టించుకోవడంలేదని సంక్షేమ పథకాలలో తదితర వాటిలో స్థానికులకు అన్యాయం జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం డిసెంబర్ 17
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయి అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా కొంతమేర పూర్తిచేసామని, మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని రానున్న పది రోజులలో పూర్తిచేసి వాహనదారులకు వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చొప్పదండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్

చొప్పదండి(జన సముద్రం న్యూస్):
గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన పిల్లి గౌరవ్వ కుటుంబ పరిస్థితిని చూసి చలించి వారి కుటుంబానికి తన వంతుగా 5వేల రూపాయలు చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్ ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమకొండ మహేష్, కనకట్ల దేవయ్య, పిల్లి మహేష్, కనకట్ల శ్రీనివాస్, పిల్లి భూమయ్య, పల్లె ఆంజనేయులు, సురకాని శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, రోండ్ల అనిల్ రెడ్డి, బొల్లాడి అనంతరెడ్డి, కనకట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు

## పత్తి రైతుకు ఇబ్బంది లేకుండా పత్తి పంటను కొనుగోలు చేయాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ వలిగొండ మండలంలోని నెమలి కాలువలో ఉన్న వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయాలని కలెక్టర్ అన్నారు.పత్తిని సిసిఐ సెంటర్లోనే అమ్ముకోవాలని,దళారులకు నమ్మొద్దన్నారు.ట్యాబ్ ఎంట్రీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ మాదిగ హక్కులదండోరా

ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 17 జనసముద్రం న్యూస్
మంగళవారం రోజున హైదరాబాదులో తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ గౌరవ శ్రీ షమీం అత్తర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ షెడ్యూల్ క్యాస్ట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీ శ్రీధర్ సార్ గారికి ఎస్సీ కులాల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించండి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది...
ఇట్టి కార్యక్రమంలో ,రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగన్న , రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు, వ్యవస్థాపకులు మర్మంగుల మల్లేష్, గౌరవ అధ్యక్షులు కందుల సాయినాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్గల రాములు తదితరులు పాల్గొన్నారు




## వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు అందజేసిన దివిస్ లెబోరేటరిస్ లిమిటెడ్



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.17,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో మంగళవారం రోజున దివిస్ లెబోరేటరిస్ లిమిటెడ్' వారు రూ.18,90,000/- విలువ గల కాటన్ బ్రాంకేట్స్ వెల్ఫేర్ హాస్టల్ కు అందిచడం జరిగింది.జిల్లా కలెక్టర్ హనుమంతు రావు చేతుల మీదగా విద్యార్థులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతురావు మాట్లాడతూ విద్యార్థులకు చలి తీవ్రత గురి కాకుండా ఇది ఎంతగానో ఉపయోగకారంగా వుంటాయి అని అన్నారు.7500 విద్యార్థులకు బ్రాంకెట్స్ ఇచ్చినందుకు దివెస్ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,డిఇఓ- సత్యనారయణ,డి.సి వెల్ఫేర్ మాదయ్య,జిఎంబిఐసి - పి రవీందర్ మరియు దివిస్ జనరల్ మేనెజర్ పి.సుధాకార్,లైజన్ ఆఫీసర్ బి.కిపోల్కనూర్,బి.గోపి పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థులు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
తేది 17.12.2024 నాడు కరీంనగర్ యందు జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన మాస్టర్ సిద్దార్థ, సురేష్, చంద్రశేఖర్, రాము ఇంటర్మీడియట్ మొదటి సంసత్సరం విద్యార్థులు రేజ్లింగ్ లో, మాస్టర్ నరేష్, రోహిత్, రవిచంద్రలు బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు, ప్రిన్సిపల్ జి. కాళహస్తి, సీనియర్ వైస్ శ్రీనివాస్, జేవీపీ ప్రమోద్ రాజు, పీడీ ఇనాక్ బాలసుందర్రావు, విక్రమ్ పీటీ, సిబ్బంది అభినందించారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram